



వామపక్ష ప్రముఖ నాయకుల చిత్రపటాలతో రూపొందించిన ఎర్ర పతాకంతో ప్రదర్శన

సోషలిజమే ప్రత్యామ్నాయం..!



'సోషలిజం ఔన్నత్యం- సామ్రాజ్యవాదం ప్రమాదం' అన్న అంశంపై జరిగిన సదస్సు సందర్భంగా అనంతపురంలో సిపిఎం ఆధ్వర్యంలో కొనసాగిన రెడ్‌షర్ట్స్ కవాతు

- అనంతలో కదంతొక్కిన కామ్రేడ్స్
- సిపిఎం ఆధ్వర్యంలో రెడ్‌షర్టు వలంటీర్ల కవాతు
- పాల్గొన్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు
- లలిత కళాపరిషత్‌లో 'సోషలిజం ఔన్నత్యం- సామ్రాజ్యవాదం ప్రమాదం'పై సదస్సు



సదస్సుకు హాజరైన సిపిఎం శ్రేణులు, ప్రజలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రెడ్‌షర్టు వలంటీర్ల కవాతులో అనంతపురం నగర వీధులు ఎరుపెక్కాయి. అక్టోబర్ విప్లవం గొప్పదనాన్ని చాటుతూ దేశవ్యాప్తంగా సాగుతున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు అనంతపురం నగరంలో ఈ ప్రదర్శనను సిపిఎం చేపట్టింది. నగరంలోని ఆర్ట్సు కళాశాల మైదానం నుంచి టవర్‌క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు రెడ్‌షర్ట్ వలంటీర్ల కవాతు సాగింది. ఈ కవాతులో సిపిఎం నాయకులు, కార్యకర్తలతోపాటు, అభిమానులు, పిల్లలు రెడ్‌డ్రస్సులు ధరించి ప్రదర్శనలో పాల్గొన్నారు. కవాతు ముందు భాగంలో వామపక్ష ప్రముఖ నాయకుల చిత్రపటాలతో రూపొందించిన ఎర్ర పతాకాన్ని చేతబట్టుకుని సిపిఎం నాయకులు, కార్యకర్తలు ముందుకు కదిలారు. తక్కినవారు ఎర్రజెండాలను చేతబట్టుకుని సిపిఎం జిందాబాద్, సోషలిజం అజయం అంటూ నినాదాల ప్రదర్శన ఆద్యంతం చైతన్య భరితంగా సాగింది. ఈ ప్రదర్శనలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులుతోపాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్, జిల్లా కార్యదర్శి ఒ.నల్లప్ప, నగర కార్యదర్శి వి.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శన అనంతరం నగరంలోని లలిత కళాపరిషత్ హాలులో 'సోషలిజం ఔన్నత్యం- సామ్రాజ్యవాదం ప్రమాదం' అన్న అంశంపై జరిగిన సదస్సుల్లో బివి.రాఘవులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

సోషలిజం కోసం ఐక్యంగా పోరాటం : బివి.రాఘవులు

తార తమ్యాల్లేని సమసమాజ నిర్మాణ సాధన కోసం పేదలంతా ఐక్యమై పోరాడాల్సిన అవసరముందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో 'సోషలిజం ఔన్నత్యం–సామ్రాజ్యవాద ప్రమాదం' అన్న అంశంపై నగరంలోని లలిత కళాపరిషత్ హాలులో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. సోషలిజం ఔన్నత్యం 1917లో రష్యాలో జార్ చక్రవర్తిని పదవీచ్యుతిని చేసి కార్మికులు, కర్షకులు రాజ్యాధికారం చేపట్టాక జరిగిన మార్పులు తెలియజేస్తాయని వివరించారు. అసమానతల్లేని సమాజ నిర్మాణం జరిగిందన్నారు. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి ప్రభుత్వమే కల్పించిందన్నారు. సాగుచేసుకునే వాడికి భూమి హక్కును కల్పించిందన్నారు. అమెరికా, ఇంగ్లండ్‌లోని 400 ఏళ్లనాటి పెట్టుబడీదారీ వ్యవస్థకు ధీటుగా 50 ఏళ్లలోనే అభివృద్ధి వైపు పయనించిందన్నారు. దీన్ని చూసి ప్రపంచం మొత్తం సోషలిజం వైపు మొగ్గుచూపుతుండటం చూసి భయపడిన పెట్టుబడీదారీ వ్యవస్థ అనేక కుట్రలు పన్నీ సోషలిస్టు ప్రభుత్వాన్ని కూలదోసాయని పేర్కొన్నారు. పెట్టుబడీదారి వ్యవస్థ ఎప్పుడూ ధనిక, పేదల మధ్య తారతమ్యాలను పెంచుతుందని చెప్పారు. అగ్రగామి దేశంగానున్న అమెరికాలోనూ ఈ తారతమ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. తినడానికి తిండి, గూడులేని వారు అక్కడా ఇప్పటికీ పది శాతం మందిపైగానున్నారని చెప్పారు. వీటికి ప్రత్యామ్నాయం చూపుతారనని ముందుకొచ్చినందుకే ఆ దేశంలో జోహరన్ మంమదానీ అనే సోషలిస్టు వ్యక్తి న్యూయార్క్ నగర మేయర్ కాగలిగాడని చెప్పారు. ఆయన్ను గెలవనీయకూడదని అనేక రకాలుగా పెట్టుబడీదారులు ప్రయత్నాలు చేసినా ఫలించలేదని వివరించారు. భారతదేశంలోనూ అసమానతలు, దోపిడీలేని సోషలిస్టు నిర్మాణం జరగాలని అనేక ఏళ్లుగా ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆ ఆకాంక్షను నిజం చేసుకోవాలంటే పేదలంతా ఐక్యమై నిలబడాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఉపాధిలేమి, నిరుద్యోగం, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు కలగాలంటే సోషలిజం ఒక్కటే మార్గమని సూచించారు. ఆ దిశగా ప్రజలు పోరాడాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న బివి.రాఘవులు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ దేశంలో ప్రజా సమస్యలను ఈ పాలకులు పట్టించుకునే పరిస్థితుల్లో లేరని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు ప్రజా సంపదను దోచిపెడేట్ట పనుల్లో పాలకులు నిమగ్నమయ్యారన్నారు. ప్రధానమంత్రికి అత్యంత సన్నిహిత మిత్రుడైన గౌతమ్ ఆదానీ 2014కు ముందు వరకు దేశంలో వంద మంది సంపన్నుల జాబితాలో కూడా లేరని గుర్తు చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరాల్లో ఆయన ప్రపంచలోనే అత్యంత పది మంది సంపన్నుల జాబితాలో చేరిపోయారని తెలిపారు. విమానాశ్రయాలు, ఓడరేవులతోపాటు, గనులు ఇలా పెద్దఎత్తున ప్రజా సంపదను అతడికి దోచిపెట్టారని విమర్శించారు. మరోవైపు తినడానికి తిండలేని, గూడులేని సామాన్యులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలోనూ పెద్దఎత్తున భూదోపిడి సాగుతోందని విమర్శించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పది లక్షల ఎకరాల భూమిని కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ఈ ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ఈ ప్రభుత్వాలు ఉంటున్నాయన్నారు. ఒకవైపు రైతులు గిట్టుబాటు ధర లేక పంటలు పండించి కూడా నష్టపోయే పరిస్థితులు ఉంటున్నాయన్నారు. సరైన విద్యలేదు. వైద్యం లేక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ బాధలన్నింటికీ పరిష్కారం పాలకులు మారితే కాదని ప్రభుత్వ విధానాలు మారాల్సిన అవసరముందన్నారు. పెట్టుబడీదారి వ్యవస్థకు ప్రత్యామ్నాయం సోషలిజమేనని, దాని సాధన కోసం అందరం కలసికట్టుగా పనిచేయాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు.

సిపిఎం సీనియర్ నాయకుడు జి.ఓబులు మాట్లాడుతూ సోషలిజ సమాజం స్థాపనతోనే శ్రామిక వర్గానికి సంపద సమానత్వం లభిస్తుందన్నారు. ఆ దిశగా శ్రామిక కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ మేరకైన కార్మిక వర్గానికి హక్కులు అందడంలో ఐక్య పోరాటాలతోనే సాధ్యమైందన్నారు. సోషలిస్టు దేశాల్లో విద్యా, వైద్యం, ఉద్యోగం, ఆహార భద్రత కల్పించడంలో పాలక ప్రభుత్వాలు బాధ్యత వహిస్తాయన్నారు. ఎప్పటికైనా సోషలిజమే సమాజానికి రక్షణ అని పునరుద్ఘాటించారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన పాలకులు కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ ఉన్న ఉద్యోగాలు తొలగించేందుకు కుట్ర చేయడం దుర్మార్గంగా ఉందన్నారు. ఉద్యోగ ఉపాధి కల్పించడం పాలకుల బాధ్యత అన్నారు. ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న కార్మికులను తొలగిస్తుండం అన్యాయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, నాగేంద్రకుమార్, నాయకులు ఆర్‌వి.నాయుడు, వెంకటనారాయణ, చంద్రిక, అశ్విని, టి.రామాంజినేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, నగర నాయకులు ముర్తుజ, వలి, ప్రకాష్, శివారెడ్డి, మసూద్, గోపాల్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో అభివాదం చేస్తున్న సిపిఎం నాయకులు



విలేకరులతో మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు

నేడు రైతుసంఘం జిల్లా మహాసభలు

గార్లదిన్నెలో రెండురోజుల పాటు నిర్వహణ

విజయవంతం చేయాలని నాయకుల పిలుపు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 13వ జిల్లా మహాసభలు గార్లదిన్నె మండల కేంద్రంలో గురు, శుక్రవారాలు రెండు రోజుల పాటు జరగనున్నాయి. ఈ మేరకు మహాసభల నిర్వహణ ఏర్పాట్లను నాయకులు పూర్తి చేశారు. మహాసభల నిర్వహణ నేపథ్యంలో రైతుసంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తరిమెల నాగరాజు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వి.శివారెడ్డి, బిహెచ్.రాయుడులు బుధవారం నాడు అనంతపురంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లా మహాసభల సందర్భంగా గార్లదిన్నె మండల కేంద్రంలో గురువారం ఉదయం రైతులతో కలిసి ర్యాలీ, బహిరంగసభ ఉంటుందన్నారు. మహాసభలకు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్, జిల్లా రైతు సంఘం నాయకులు, ప్రతినిధులు హాజరవుతారన్నారు. జిల్లాలో రైతాంగ సమస్యలపై మహాసభల్లో చర్చిస్తామన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అరటి, పత్తి, మొక్కజొన్న, వరి, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా మాటలతో నాయకులు రైతులను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై మహాసభలో చర్చించి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకునే విధంగా తీర్మానాలు చేస్తామన్నారు. మహాసభల చివరి రోజు జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఉంటుందని చెప్పారు. జిల్లాలో ఉన్న రైతులందరూ పాల్గొని వీటిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెన్నారెడ్డి, వలీ, సంజీవరెడ్డి, వెంకట కొండ తదితరులు పాల్గొన్నారు.

అరటి ఫ్రూట్‌కేర్ యాక్టివిటీతో నాణ్యత

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

అరటి పంటలో ఫ్రూట్ కేర్ యాక్టివిటీ పాటించి నాణ్యత పెంచుకోండని ఉద్యాన శాఖ అధికారి ఎం.శైలజ తెలిపారు. బుధవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో రైతులతో కలిసి సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరటిలో మొదటి పంట డిసెంబర్, జనవరిలో నెలలో కోతకొచ్చే పంటపై మరింత నాణ్యత వచ్చే విధంగా ఫ్రూట్ కేర్ యాక్టివిటీ విధానాలు అవలంభించు కోవాలన్నారు. ప్రస్తుతం ఎగుమతి అయ్యే అరటికి మంచి ధర వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో. గ్రామ అగ్రికల్చర్ సిబ్బంది మధు, రైతులు పాల్గొన్నారు.



అరటి రైతులతో మాట్లాడుతున్న ఎం.శైలజ

గ్రామాల్లో అభివృద్ధి పనులకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం కింద ఎంపికైన గ్రామాలకు మంజూరు అయిన నిధులతో పెండింగ్ అభివద్ధి పనులు అన్నింటినీ నెలలోపు పూర్తి అయ్యేలా అన్ని చర్యలూ తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారం నాడు కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం అమలుపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ ఉన్న 24 పనులను నెలలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ డ్రైన్‌ల నిర్మాణం డిసెంబర్ 15 నాటికి పూర్తి కావాలన్నారు. రెండవ దశలో జిల్లాలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి కణేకల్ మండలం గరుడచేడు గ్రామ పంచాయతీ మీనహళ్లి గ్రామం, పెద్దవడుగూరు మండలం పెనకలపాడు గ్రామ పంచాయతీ కొండూరు గ్రామం ఎంపికైందని, ఆగ్రామాల్లోనూ అభివృద్ధి పనులకు ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు.

పారిశ్రామిక అభివృద్ధికి బ్యాంకుల సహకారం

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి బ్యాంకులు అనేక విధాలుగా సహాయం అందిస్తున్నాయని జిల్లా నైపుణ్యాభివద్ధి డైరెక్టర్ పివి.ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు ఎంటర్ పెన్యూర్ అవేర్నెస్ ప్రోగ్రాంను ఎస్‌వి డిగ్రీ, పీజీ కాలేజ్‌లో నిర్వహించారు. విద్యార్థుల్లో స్టార్టప్ సంస్కతి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధిపై అవగాహన పెంపొందించేందుకు ఎంటర్ పెన్యూర్ షిప్ అవేర్నెస్ ప్రోగ్రాంను కళాశాలలో. నిర్వహించినట్లు కళాశాల వైస్ ఛైర్మన్ సి.చక్రధర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ఎన్‌ఎవి.ప్రసాద్, కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ ఆర్‌హెచ్.వంశీనాథన్, ఐఎల్‌ఒ సర్టిఫైడ్ ట్రైనర్ రాజ్యలక్ష్మి, కళాశాల ఏవో శ్రీనాథ్‌అ, ఐఐసి కన్వీనర్ డా॥ఎస్.రిజ్వానా బేగం పాల్గొన్నారు.

రాజ్యాంగంతో సమానహక్కులు

- కలెక్టర్ ఓ.ఆనంద్
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా భారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినోత్సవం



అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ప్రపంచంలో కెల్లా అత్యున్నతమైనది భారత రాజ్యాంగం అని, దాని ద్వారా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు లభించాయని కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినోత్సవ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. 'హమారా సంవిధాన్.. హమారా స్వాభిమాన్' పేరుతో ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించి రాజ్యంగం ఆవశ్యకతను తెలియజేశారు. అధికారులు రాజ్యంగం ప్రతిజ్ఞను చేశారు. అనంతపురం కలెక్టరేట్‌లో జరిగిన కార్యాక్రమంలో కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిరకాలం ప్రజలందరి మదిలో ఉన్నారన్నారు. సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం, సౌభ్రాతత్వానికి రాజ్యాంగం హామీ ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐఒ ఏ.మలోల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులకు అభినందన

రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా విద్యా శాఖ ద్వారా పలు పాఠశాలల్లో వక్తత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరచిన 15 మంది ఎంపికైన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. బుధవారం తన ఛాంబర్‌లో విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందజేశారు. కలెక్టరేట్‌లోని పలు విభాగాలను, 150 సంవత్సరాల పాత రికార్డులు భద్రపరచిన గదిని ఆర్‌ఐఒ మలోలా విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రసాదరావు, ఏపీసీ శైలజ పాల్గొన్నారు.



మాక్ అసెంబ్లీలో కూర్చొన్న విద్యార్థిని గంగోత్రి

మాక్ అసెంబ్లీలో పాల్గొన్న గంగోత్రి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని లింగదహాల్ గ్రామ జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న గొల్ల గంగోత్రి మాక్ అసెంబ్లీకి ఎంపికైనంది. గొల్ల ఈరన్న, మంజుల దంపతుల కుమార్తె గంగోత్రి ఇటీవల మండల, నియోజకవర్గ స్థాయిల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటి రాయదుర్గం నియోజకవర్గం నుంచి మాక్ అసెంబ్లీకి ఎంపికైంది. దీంతో బుధవారం అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో పాల్గొంది. ఆ దృశ్యాలను ప్రసార మాధ్యమాల్లో వీక్షించిన ఎంఇఒలు ఈరన్న, మల్లి కార్జున, హెచ్‌ఎం ఉజ్జనప్ప, ఉపాధ్యాయ సంఘం నాయకులు హర్షవర్ధన్, టిడిపి నాయకులు తిప్పేస్వామి, ఎంఆర్‌సి బృందం, మండల ప్రజాప్రతి నిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

అభివృద్ధిని అడ్డుకుంటే సహించం

మేయర్‌కు టిడిపి నాయకుల హెచ్చరిక

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం నరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని మేయర్ మహ్మద్ వసీంను ఉద్దేశించి టిడిపి నాయకులు హెచ్చరించారు. బుధవారం నాడు మేయర్ వసీం సొంత ప్రాంతం 38వ డివిజన్‌లో అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు పర్యటించారు. అక్కడ పార్కులో ఉన్న అధ్వాన్న పరిస్థితి, స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మేయర్ వసీం తన సొంత డివిజన్‌లో ఒక్కసారి పర్యటిస్తే అక్కడి ప్రజలే ఆయనకు తగిన బుద్ధి చెబుతారన్నారు. మేయర్ వసీం తన డివిజన్‌లో రూ.2.40కోట్ల పనులు చేశారని చెప్పుకుంటున్నారని, డివిజన్‌లో చూస్తే ఎక్కడా అభివృద్ధి కనిపించడం లేదన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో రోడ్లు, డ్రెయినేజీ సమస్యలు లేకుండా చేస్తున్న ఘనత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కే దక్కుతుందన్నారు. మరోసారి ఎమ్మెల్యేపై మేయర్ అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు కోనంకి గంగారామ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, నాయకులు దాదు, పొట్లూరి కేశవ నాయుడు, వడ్డే వెంకటేష్, శివ పాల్గొన్నారు.



మేయర్ వార్డులోని పార్కును పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

న్యాయవాదులు కోర్టు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-రాయదుర్గం

కళ్యాణదుర్గంలో న్యాయవాదిపై కక్షిదారులు చేసిన దాడికి నిరసనగా బుధవారం పట్టణంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. బళ్లారి నగరానికి చెందిన న్యాయవాది కొట్రేష్ కోర్టు పనిపై కళ్యాణదుర్గం వచ్చి విధులు ముగించుకొని తిరిగి బళ్లారికి వెళ్తుండగా కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులోని గాంధీ కూడలి వద్ద ప్రత్యర్థి వర్గానికి చెందిన కక్షిదారులు దాడి చేయడం విచారకరం అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు హెచ్.మల్లేశప్ప, న్యాయవాదులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం టౌన్ : విధుల్లో భాగంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు హాజరైన కర్నాటక న్యాయవాదిపై దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బయట న్యాయవాదులు దేవేంద్ర, పట్టాభి, గోపాల్‌రెడ్డి, హనుమంతురెడ్డి, రామాంజనేయులు, ఎండి.సంజీవప్ప, కరణం తిప్పేస్వామి, పట్టాభి నిరసన తెలిపారు.

ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ

రాప్తాడు : ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు బుధవారం టిడిపి మండల ఇన్‌ఛార్జి ధర్మవరపు మురళి ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమీపంలో ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలొ మండల కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచి తిరు పాలు, సొసైటీ ఛైర్మన్ మరూరు గోపాల్, నాయకులు నారాయణస్వామి, పాలచర్ల ముత్యాలప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ శివ, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు

ప్రజాశక్తి-నార్పల

స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి బేస్‌బాల్, నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం రవికుమార్, పిడి ఆంజనేయులు, పిఇటి నసీమాబేగం తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన బేస్‌బాల్ అండర్–17 విభాగంలో హుస్సేన్‌వలి, నెట్‌బాల్ అండర్–14 విభాగంలో సంతోష్ ప్రతిభ చాటారన్నారు. వీరు ఈ నెల 27 నుంచి నంద్యాల జిల్లా అహోబిలంలో జరిగే బేస్ బాల్, పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరులో జరిగే నెట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. వారిని హెచ్‌ఎం, పిడి, పిఇటి, ఉపాధ్యాయులు అభినందించారు.

సిఎంను కలిసిన పర్వతారోహకురాలు

ప్రజాశక్తి-నార్పల

మండలంలోని దుగ్గుమర్రి గ్రామానికి చెందిన 19 ఏళ్ల కుసుమ ఇటీవల దక్షిణాఫ్రికా దేశంలోని 'కిలిమంజారో' పర్వతాన్ని అధిరోహించి దేశ, రాష్ట్ర కీర్తిని చాటిన విషయం విదితమే. కుసుమతో పాటు కుటుంబ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి అమరావతిలో సిఎం చంద్రబాబు ను మర్యాద పూర్వకంగా కలిశారు. రానున్న రోజుల్లో ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహించడమే లక్ష్యమని కుసుమ తెలుపగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందిస్తామని సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.



పర్వతారోహకురాలిని అభినందిస్తున్న చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి
www.prajasakti.com


గుంతకల్లులో మున్సిపల్ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించిన సిఐటియు నాయకులు



అనంతపురంలో కార్మిక సంఘా ర్యాలీ

లేబర్ కోడ్‌లతో కార్మికులకు నష్టం

రద్దు చేసే వరకు పోరాటం : కార్మిక సంఘాల నేతలు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులకు శాపం అని సిఐటియు జిల్లా నాయకులు ఎటిఎం.నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ బుధవారం పట్టణంలోని టి సర్కిల్‌లో సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం నుంచి కార్మికులతో కలిసి టి సర్కిల్ వరకూ ర్యాలీ నిర్వహించారు. లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని నినాదాలు చేశారు. ఎటిఎం. నాగరాజు మాట్లాడుతూ ఎందరో కార్మికులు ప్రాణత్యాగం చేసి సాధించిన కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి కేవలం అదానీ, అంబానీలకు ప్రయోజనాలు చేకూర్చేలా 4 లేబర్ కోడ్‌లు తీసుకొచ్చిందని విమర్శించారు. లేబర్ కోడ్‌లు అమలైతే అన్ని వర్గాల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని, అన్యాయం జరుగుతోందని వాపోయారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ఎమ్మెల్యేలు, ఎంపీలకు లేఖలు రాస్తామని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మేల్కొని కేంద్రాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వన్నూరుస్వామి, నటరాజు, దుర్గమ్మ, తిమ్మప్ప, ఎ.వెంకటేశులు, శివకుమార్, శివపాల్గొన్నారు.

గుంతకల్లు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ సిఐటియు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు, మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కె.నర్సయ్య మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజనం పథకం కార్మికులతో పాటు ఆయా తరగతులను శాశ్వత కార్మికులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు ఆదేశించినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. సామాజిక భద్రత, వృత్తిపర భద్రత కోడ్‌ల పేరుతో కార్మికులందరికీ భద్రత కల్పిస్తామని మోసం చేస్తుందన్నారు. లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, లేనిచో దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ యూనియన్ నాయకులు జగదీష్, రంగనాయకులు, ఆశా వర్కర్ యూనియన్ నాయకులు ప్రమీల, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి : కేంద్రం తీసుకొస్తున్న లేబర్ కోడ్‌ల వల్ల 12 గంటల పని వేళలు, కాంట్రాక్టు ఉద్యోగాలు పెరిగి శాశ్వత ఉద్యోగావకాశాలు కోల్పోతామని సిఐటియు నాయకులు ఉమాగౌడ్, హనుమంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ప్ల కార్డులు చేత పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ కార్మికుల సమ్మె హక్కును బలహీనపరిచేలా కేంద్రం నిబంధనలు తీసుకొచ్చిందన్నారు. చిన్న, అనధికార రంగం కార్మికులు చట్ట రక్షణ కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. లేబర్ కోడ్‌లు రద్దు చేసి పాత చట్టాలు యథావిధిగా అమలు చేసేంత వరకు కార్మికులపై బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామ్మోహన్, రామకృష్ణ, రామాంజనేయులు, మల్లికార్జునరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : కార్మికులను వెట్టి చాకిరి, శ్రమ దోపిడీకి గురి చేసేలా కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను ఉప సంహరించుకునేంత వరకు కార్మికుల పోరాటం ఆగదని కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు. లేబర్‌కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఎఐటియుసి ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఎల్ఐసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకు మునుపు కృష్ణ కళామందిరం నుంచి ఎల్ఐసి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. లేబర్ కోడ్‌లు రద్దు చేసి పాత కార్మిక చట్టాలు పునరుద్ధరించాలని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని నినాదాలు చేశారు. సిఐటియు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎస్.నాగేంద్రకుమార్, వై.రాజారెడ్డి, ఎపి.రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, మల్లికార్జున, రైతు కూలీ సంఘం నాగరాజు, సిఐటియు నగర అధ్యక్షులు వెంకటనారాయణ, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేంద్రంలో ప్రజా వ్యతిరేక పాలన

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ప్రజాశక్తి-వజ్రకరూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు, కౌలు రైతు, కర్షక, వ్యవసాయ కార్మికుల జీవితాలతో చెల గాటం ఆడుతోందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మండిపడ్డారు. దేశవ్యాప్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా బుధవారం ఉరవకొండ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. జి.ఓబులు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక, రైతు, వ్యవసాయ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం కార్మికు లకు కనీస వేతనాలు అమలు చేయకపోగా పని గంటలు పెంచిందని, కనీస వేతనాలు అడిగే హక్కు లేకుండా చేస్తుందన్నారు. కార్మిక సంఘాలను కూడా ఏర్పాటు చేయకుండా అడ్డుపడుతుందన్నారు. పని విధానాన్ని 8 నుంచి 12 గంటలకు పెంచి కార్మికుల శ్రమను దోచుకోని అనారోగ్యం పాలు చేస్తుంద న్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని, రైతుల వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించి అదనపు భారం వేస్తుందన్నారు. రైతుల నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో రైతు సంఘాల ఆధ్వర్యంలో చేసిన పోరాటాలకు తలొగ్గి ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఉపాధి హామీ చట్టం ద్వారా వ్యవసాయ కూలీల వలసలను నివారించాలని, గ్రామాల్లో 200 రోజులు పనులు కల్పించి రోజుకు రూ. 600 వేతనం ఇవ్వాలన్నారు. బకాయి బిల్లులు చెల్లించాలన్నారు. ఈకేవైసీ పేరుతో జాబ్‌కార్డులు తొలగించడం దుర్మార్గమన్నారు. కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలన్నారు. కార్డు ఇచ్చిన ప్రతి రైతుకూ బ్యాంకు రుణాలు ఇవ్వాలన్నారు. సాగు చేసిన పంటలను ఈక్రాప్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, నియోజకవర్గ కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేసులు, రైతు సంఘం మండల అధ్యక్షులు సిద్ధప్ప, సీనియర్ నాయకులు జ్ఞానమూర్తి, కౌలు రైతు సంఘం నాయకులు సుంకన్న, రామాంజనేయులు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు , నాయకులు

నియోజకవర్గ సమస్యలపై సిఎంను కలిసిన ఎమ్మెల్యే


సిఎం చంద్రబాబుకు వినతి ఇస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-శింగనమల


నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సిఎం చంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే బుధవారం అమరావతిలో సిఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ధర లేక అరటి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరారు. మండల కేంద్రమైన బుక్కరాయసముద్రంలో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి, గార్లదిన్నె నుంచి మర్తాడు మీదుగా కోటంక వరకు తారు రోడ్డు ఏర్పాటుకు, సిఎంఆర్ ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. అలాగే నియోజక వర్గంలో నెలకొన్న పలు సమస్యలను వివరించగా సిఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన దేగల

మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్‌ను టిడిపి జిల్లా అధికార ప్రతినిధి, పంచాయతీరాజ్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. శింగనమలలో నెలకొన్న సమస్యలను వివరించగా త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారని దేగల తెలిపారు.

జలవనరుల శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

పుట్లూరు : మండలంలోని సుబ్బరాయుడుసాగర్ వద్ద ఏర్పడిన గేటు సమస్యపై రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ భరోసా ఇచ్చారు. ఈ విషయమై ఎమ్మెల్యే జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని కలిసి వివరించారు. స్పందించిన మంత్రి అత్యవసరంగా చర్యలు తీసుకుంటూ మెరుగైన సాంకేతిక నిపుణులను పంపించి గేటు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. అలాగే తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. మండలానికి శాశ్వత పరిష్కారంగా ఉన్న గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై కూడా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇది నెరవేరితే దాదాపు 35 వేల ఎకరాలకు సాగుకు నీరు అందించడమే గాక, 15 గ్రామాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఎపిఐఆర్ డ్యాం గేట్ల మరమ్మతులకు రూ. 5.25 కోట్లతో త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. సుబ్బరాయుడు సాగర్ నుంచి పుట్లూరు, కోమటికుంట్ల, గరుగు చింతలపల్లి చెరువులకు తప్పకుండా నీరందేలా ఏర్పాట్లు జరుగుతు న్నాయన్నారు. ప్రస్తుతానికి నీరు వృథా కాకుండా 29వ డిస్ట్రిబ్యూటరీ ద్వారా బొప్పేపల్లి వైపు మళ్లించామని, ప్రజలు, రైతులు ఈ విషయాన్ని గమనించాలని ఎమ్మెల్యే కోరారు.


మంత్రి నిమ్మలకు వినతి ఇస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

అరటి రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం : వైసిపి


బొమ్మనహాల్‌లో అరటి తోటను పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-పుట్లూరు

అరటి రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వైసిపి నాయకులు విమర్శించారు. మండలంలో రైతులు సాగు చేసిన అరటి తోటలను బుధవారం వైసిపి ఆధ్వర్యంలో పరిశీలించారు. వైసిపి మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అరటి రైతుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని, గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మండలంలో ప్రధాన పంట అరటి అని, అరటి పంటను కొనేందుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతో ఈ నెల వ్యవధిలో కిలో రూపాయి చొప్పున పంటను అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింద న్నారు. మరికొందరు ఖర్చులు భరించలేక పొలాల్లోనే పంటను వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి, మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పుట్లూరు మండల రైతులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే అరటి రైతులను ఆదుకోవాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని ఎల్‌బినగర్ సమీపంలో రైతు వెంకటరెడ్డి సాగు చేసిన అరటి తోటను వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథరెడ్డి, నాయకులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. గతంలో కిలో అరటి రూ. 6 నుంచి రూ. 10 చొప్పున కొనుగోలు చేసే వారని, నేడు మార్కెట్‌లో రూ. 2 ఉందంటే ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంద న్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రామాంజనేయులు, వైస్ ఎంపిపి రమేష్, వెంకటరెడ్డి, మెట్టు నాగిరెడ్డి, పాల్గొన్నారు.


టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులును కలిసిన ఆకుల విజయ్‌కుమార్(బాబు)

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ఆకుల బాబు

ప్రజాశక్తి-నార్పల

టిడిపి మండల నాయకులు ఆకుల విజయ్‌కుమార్(బాబు) బుధవారం మంగళగిరిలోని టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులును మర్యాద పూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా బాబు మండలంలో నెలకొన్న పలు సమస్యలను పల్లాకు క్షుణ్ణంగా వివరిం చారు. వాటిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు బాబు తెలిపారు. ఆయనతో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు న్యాయం చేసే దాకా పోరాటం ఆగదు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్



దీక్షలో పాల్గొన్న శ్రీరామిరెడ్డి కార్మికులు

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులకు న్యాయం చేసే దాకా పోరాటం ఆగదని సిఐటియు జిల్లా నాయకులు ఎటి ఎం.నాగరాజు స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 'శ్రీరామి రెడ్డి' కార్మికులు పట్టణంలోని రెవెన్యూ కార్యాయం ఎదుట చేపట్టిన రిలేదీక్షలు 10వ రోజైన బుధవారం కొనసాగాయి. వీరి దీక్షలకు నాగరాజు సంఘీభావం తెలిపి మాట్లాడారు. దశాబ్దాలుగా తాగునీటి పథకంలో పని చేస్తూ ప్రజలకు తాగునీరందించిన కార్మికులను ఇబ్బంది పెట్టడం సమంజ సం కాదన్నారు. కాంట్రాక్టు దక్కించుకున్న అడపాల వెంకట్రావు, ఆయన మనుషులు గౌతమ్, కిరణ్ కార్మికులను బెదిరించడం, వేతనాలు తగ్గించినా పని చేస్తామని అంగీకరించాలంటూ ఖాళీ బాండ్లపై సంతకాలు చేయించుకోవడం దుర్మార్గమన్నారు. ఇలాంటి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు జోక్యం చేసుకుని వెంటనే సమస్యను పరిష్కరించాలన్నారు. సిఐటియు తాలుకా అధ్యక్షులు రంగనాథ్ మాట్లాడుతూ కార్మికుల పట్ల పాలకుల నిర్లక్ష్యం తగదన్నారు. రిలేదీక్షల్లో కార్మికులు వన్నూరుస్వామి, తిప్పేస్వామి, లోకేష్, గంగాధర, దేవరాజ్‌నాయక్ పాల్గొన్నారు.


అరటి తోటను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆనంద్

అరటి తోటల పరిశీలన

నార్పల : మండలంలోని గడ్డంనాగేపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన అరటి తోటలను బుధవారం కలెక్టర్ ఓ.ఆనంద్ పరిశీలించారు. పంట పరిస్థితులు, దిగుబడులు, మార్కెట్ ధరలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ధర పూర్తిస్థాయిలో పతనం కావడంతో పెట్టుబడి కూడా దక్కలేదని, ఆదుకోవాలని రైతులు కోరారు. స్పందించిన కలెక్టర్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

'కుష్టు' నిర్ధారణ సర్వే

అనంతపురం : కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపును బుధవారం స్టేట్ టీమ్ పర్యవేక్షించింది. ఆ బృందంలోని సభ్యులు డా. ఉషారాణి, సంజీవ రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాసులు, అశోక్‌కుమార్ విడప నకల్లు, కొట్టాలపల్లి, పాల్తూరు పిహెచ్‌సి పరిధిలో చేపట్టిన ఇంటింటి సర్వేను పర్యవేక్షిం చారు. వారి వెంట డా. గంగాధర్‌రెడ్డి, డా. మనోజ్, పిఎంఒ నాగన్న, వైద్య సిబ్బంది ఉన్నారు.

'ఉపాధి' ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరు మారాలి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరు మారాలని ఎంపిడిఒ ఉమాదేవి హెచ్చరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ కూలీలకు సంబంధించిన జాబ్‌కార్డులకు ఈకేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ విషయంపై బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఈకేవైసీ 76శాతం మాత్రమే పూర్తయిందని, నెలాఖరులోగా వంద శాతం పూర్తి చేయాలని, లేనిచో చర్యలు తప్పువన్నారు. డిసెంబర్ లోగా 19వ సోషల్ ఆడిట్ తప్పక ఉంటుందని హెచ్చరించారు. ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ రికార్డ్స్ తమకు అందుబాటులో ఉంచాలన్నారు. నూతన ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నూతన జాబ్ కార్డ్ కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా చూసే బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లదే అన్నారు. నూతన జాబ్‌కార్డ్ కోసం 300 దరఖాస్తులు అందాయన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరును ఎప్పటికప్పుడు టెక్నికల్ అసిస్టెంట్లు పర్యవేక్షించి క్షేత్రస్థాయి పరిశీలనను మండల పర్యవేక్షులకు అందించాన్నారు. కార్యక్రమంలో ఎపిఒ రవిచంద్ర, ఉపాధి హామీ జెఈ ప్రకాష్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌కు సన్మానం

ప్రజాశక్తి-పామిడి

గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఈకేవైసీ చేయించడంలో మండలంలోని కట్టకిందపల్లి గ్రామ పంచాయతీ జిల్లాలోనే ద్వితీయ స్థానంలో నిలిచింది. కట్టకిందపల్లి గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ జిట్టా సుమన్ ఉపాధి హామీ పనికి వెళ్లే ప్రతి కూలీకి(వంద శాతం) ఈకేవైసీ చేయించారు. దీంతో బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ తేజోష్ణ ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ జిట్టా సుమన్ యాదవ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎపిఒ ఆదినారాయణమ్మ, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జూడో క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి-పామిడి

ఎపి జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల కాకినాడలో నిర్వహించిన సీనియర్ అంతర్ రాష్ట్ర జూడో క్రీడా పోటీలో జిల్లా సీనియర్ క్రీడాకారులు ప్రతిభ చాటారు. 60 కిలోల విభాగంలో నరసింహనాయక్ (1వ స్థానం), 81 కిలోలు-గోవర్ధన్(2వ స్థానం), 78 కిలోలు- సాయి హర్షిత (1వ స్థానం), 57 కిలోలు- ఎస్.వెన్నెల(2వ స్థానం), వైష్ణవి, లీజీ కుమారి(3వ స్థానం)లో నిలిచారు. అలాగే ఎపి ఓపెన్ ఓవర్‌ఆల్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లాకు తృతీయ స్థానం దక్కింది. దీంతో బుధవారం క్రీడాకారులు అనంతపురంలో ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచూ ఫెర్రన్, స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి, జూడో అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మురళి, జూడో ప్రెసిడెంట్ శ్రీధర్, జిల్లా జూడో అసోసియేషన్ సెక్రటరీ సాకే గోవిందు, ట్రెజరర్ విక్టర్, పుట్టపర్తి జిల్లా సెక్రటరీ భాస్కర్ నాయుడులను కలిశారు. వారు క్రీడాకారులను అభినందించి భవిష్యత్తులో మరింత ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.


ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచూ ఫెర్రర్‌ను కలిసిన క్రీడాకారులు

ఆర్టీసీ హెడ్‌క్లర్క్‌పై ఫిర్యాదు

బెళుగుప్ప : వికలాంగులను దుర్భాషలాడిన హెడ్‌క్లర్క్‌పై చర్యలు తీసుకోవాలని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు వసంత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం డిపోలో అధికారికి ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ వికలాంగులు బస్సు పాసుల కోసం కళ్యాణదుర్గం డిపోకు వెళ్తే హెడ్ క్లర్క్ శివప్రసాద్ వికలత్వం పేరుతో దూషించడమే కాకుండా ఇబ్బందులు పెడుతు న్నారన్నారు. ఇదే విషయంపై గత శనివారం కళ్యాణదుర్గం బస్సు డిపో ఎదుట ధర్నా కూడా చేశామ న్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రాజేష్, ఎపి దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి అనంత పురం జిల్లా కో-ఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, కళ్యాణదుర్గం జిల్లా అధ్యక్షులు దొనస్వామి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ ఛాంపియన్స్ 'అనంత'


విద్యార్థులను అభినందిస్తున్న ఎజిఎం, ప్రిన్సిపల్

ప్రజాశక్తి-అనంతపురం

రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ క్రికెట్ ఛాంపియన్‌గా అనంతపురం జట్టు నిలిచింది. ఆ జట్టులో నగరంలోని శ్రీచైతన్య ఇంగ్లీషు మీడియం స్కూల్ (ఎటిపి-8 బ్రాంచ్)లో 10వ తరగతి చదువుతున్న ధార మోహన్, లక్ష్యమోహన్ ఉన్నారు. వారిని బుధవారం పాఠశాలలో ఎజిఎం సుబ్బారెడ్డి అభినందిం చారు. భవిష్యత్తులో వీరు మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. వారిని ప్రిన్సిపల్ నేత్రావతి, కోఆర్డినేటర్ నాగభూషణం, డీన్ సుప్రజ, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జిలు దేవకృప, రషీద, అర్షియా, పిఇటి శివ ప్రకాష్, సుహాసిని, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.


తహశీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆర్డీవో, అధికారులు

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఆర్డీవో

ప్రజాశక్తి-బెళుగుప్ప

ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడమే లక్ష్యమని ఆర్డీవో వసంత్‌కుమార్ తెలిపారు. స్థానిక పిహెచ్‌సి పక్కన నిర్మించిన తహశీల్దార్ నూతన కార్యాలయాన్ని బుధవారం ఆర్డీవో ప్రారంభిం చారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. ఆయన మాట్లాడుతూ పాత కార్యాలయంలో తగినన్ని గదులు లేక అధికారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారున్నారు. నూతన కార్యాలయంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి.అనిల్‌కుమార్, ఎంపిపి పెద్దన్న, ఎంపిడిఒ టి.లక్ష్మీనారాయణ, సర్పంచులు రామ్మోహన్‌చౌదరి, సాలిభాయి, డిటి వసంతరావు, ఆర్ఐలు నగేష్‌బాబు, గురుబ్రహ్మ, టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, ప్రసాద్, వీఆర్వోలు పాల్గొన్నారు

రైతు సంఘం జిల్లా మహాసభ పోస్టర్ విడుదల

ఆత్మకూరు : మండల కేంద్రమైన గార్లదిన్నెలో ఈ నెల 27, 28 తేదీల్లో ఎపి రైతు సంఘం 13వ జిల్లా మహా సభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆత్మకూరులో సిపిఎం మండల కార్యదర్శి శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లా మహాసభ పోస్టర్లు విడుదల చేశారు. శివశంకర్ మాట్లాడుతూ జిల్లా మహాసభలకు మండలం నుంచి రైతులు భారీగా తరలివెళ్లి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జయమ్మ, అధ్యక్షులు సువర్ణ, సహాయ కార్యదర్శి రాము, రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగోన్నతులు చేపట్టాలి

ప్రజాశక్తి-పుట్లూరు

జిల్లాలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-6 ఉద్యోగుల ఉద్యోగోన్నతుల ప్రక్రియను కొనసాగించాలని కోరుతూ బుధవారం సదరు ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ ఆనంద్‌కు విన్నవించారు. వారు మాట్లాడుతూ రోస్టర్‌లో ఎలాంటి తప్పిదాలు లేవని ఇదివరకే సంఘం సభ్యులు జిల్లా పంచాయతీ అధికారికి తెలియజేశారన్నారు. కావున ఉద్యోగోన్నతుల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు ఉమేష్, మారుతినాయుడు, నాగభూషణ, మల్లికార్జున, అభిలాష్‌రెడ్డి, నూర్ మహ మ్మద్, శ్రీకాంత్, ఎడ్వర్డ్ క్లింటన్, సాధిక్‌వలి, బాబ్జి నాయక్, ద్వారకనాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు వైద్య పరీక్షలు

రాయదుర్గం : పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో బుధవారం నిర్వహించిన శిబిరంలో అనంతపురం లోని కిమ్స్ సవీరా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది 72 మంది పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో నలుగురికి గుండె, ఇద్దరికి కంటి శస్త్రచికిత్స నిర్వహించాల్సి ఉందని వైద్యులు తెలిపారు. వారికి అనంతపురంలోని సవీరా ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్స చేస్తారని అసోసియేషన్ అధ్యక్షులు ఈ.రామాంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, ఇతర సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

నార్పల : మండలంలోని ఎరువుల దుకాణాలు, గిడ్డంగులను బుధవారం ఎడిఎ పద్మజ, ఏవో సి.చెన్న వీరస్వామి తనిఖీ చేశారు. వారు స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ పత్రాలు, కొనుగోలు, అమ్మకాల వివరాలు, గడువు తేదీలు, లేబులింగ్, నాణ్యతా ప్రమాణాలు పరిశీలించారు. నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, మందులు అందించడమే లక్ష్యమని తెలిపారు. నాసిరకం, అనుమానాస్పద ఎరువులు విక్రయిస్తే రైతులు వెంటనే మండల వ్యవసాయ కార్యాలయంలో సమాచారం ఇవ్వాలని సూచించారు.

వరకట్నం దురాచారాన్ని రూపుమాపుదాం

గుత్తి : సమాజంలో వరకట్నపు దురాచారాన్ని రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.శ్వేత సూచించారు. పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో బుధ వారం మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో న్యాయ దినోత్సవం, వరకట్నం వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తున్నారన్నారు. బాల్య వివాహాల గురించి తెలిస్తే వెంటనే 1098కు ఫిర్యాదు చేయాల న్నారు. బాల్య వివాహాలు చేస్తే కలిగే అనర్థాలు, చట్టం గురించి ఇంటింటికీ వెళ్లి అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. కార్యక్రమంలో న్యాయవాది విసి.గంగాధర్ కుమార్, టి. బాలాజీ, పారా లీగల్ వాలంటీర్లు రామకృష్ణ, ఎంసీ.ఇస్మాయిల్, కోర్టు టైపిస్ట్ ఎస్.సాధిక్‌వలి, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్జి శ్వేత

రైల్వే కాంట్రాక్టర్‌కు అపరాధ రుసుం విధింపు

ప్రజాశక్తి కథనానికి స్పందన

రాయదుర్గం రూరల్ : మట్టి అక్రమ తరలింపుపై ఈ నెల 2వ తేదీ ప్రజాశక్తిలో 'అటవీ భూ ముల్లో మట్టితో రైల్వే పనులు' శీర్షికన ప్రచురితమైన కథనానికి అటవీశాఖ ఉన్నతాధికారులు స్పందించారు. డిఎఫ్ఒ చక్రపాణి ఆదేశాల మేరకు రేంజ్ ఆఫీసర్ రామచంద్రుడు క్షేత్రస్థాయిలో పర్యటించి మండలంలోని మల్లాపురం గేట్‌కు ఎదురుగా ఉన్న బొందనకల్లు ఫారెస్ట్‌లో మట్టి అక్రమ తరలింపుపై నివేదిక ఇచ్చారు. అలాగే డిఎఫ్ఓ ఆదేశాల మేరకు రూ. 9,88,490 అపరాధ రుసుం విధించగా రైల్వే పనులు చేపడుతున్న గుత్తేదారు గత మంగళవారం అపరాధ రుసుము చెల్లించినట్లు రేంజ్ ఆఫీసర్ తెలిపారు.

రక్షణ, చట్టాలపై విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధ వారం మండలంలోని జూటూరు కెజిబివిలో మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బిఆర్. శ్రీదేవి అధ్యక్షతన విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రత్యేక అతిథులుగా ఎంపిడిఒ రత్నాబాయి, డిప్యూటీ ఎంపిడిఒవో సురేష్, ఎంఇఒ ఓబుళపతి హాజరై మాట్లాడారు. చట్టాలు, రక్షణ వ్యవస్థ, హక్కులపై బాలికల్లో చైతన్యం పెంచడమే ధ్యేయం అన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలలపై హింస, పోక్సో చట్టం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులతో రాజ్యాంగంపై ప్రమాణం చేయించారు. బాల్యవివాహాలు లేని జిల్లాగా రూపొందించడం కోసం ప్రభుత్వ శాఖలు, పాఠశాలలు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయి కమిటీలు, బాలికలు కలిసి ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.బయమ్మ, సూపర్వైజర్ విజయకుమారి, అడ్మిన్ శాంతమణి, కేస్ వర్కర్ ఇర్ఫాన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న అతిథులు

సమానత్వాన్ని చాటిన భారత రాజ్యాంగం

భారత రాజ్యాంగం దేశ పౌరులకు గొప్ప మార్గ నిర్దేశం గా నిలుస్తూ సమానత్వాన్ని చాటి చెప్పిందని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, వక్తలు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం నాడు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగం దేశ పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, మాట్లాడే హక్కులను కల్పించింద న్నారు. అంబేద్కర్‌తో పాటు పలువురు పెద్దలు ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని నిర్మించి ప్రజలకు దిశానిర్ధేశం చేశారన్నారు.

ప్రజాశక్తి-అనంతపురం జిల్లా యంత్రాంగం

నార్పల మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఇన్‌ఛార్జి ఈవోఆర్డీ శ్యామల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నార్పల మండలం బొందలవాడ గ్రామంలో ఉప సర్పంచి ఆలం వెంకట నరసానాయుడు పిల్లలతో కలిపి భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

శింగనమల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సహకార శాఖ సీనియర్ ఇన్స్‌పెక్టర్ మహబూబ్ దౌలా, కేజీబీవీ ఎస్ఒ గీతారాణి ఆధ్వర్యంలో రాజ్యంగ దినోత్సవాన్ని నిర్వహించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలకు రాజ్యాంగ ప్రవేశిక విశిష్టతను తెలిపే వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి నారాయణస్వామి, రసూల్ సాహెబ్, కుల్లాయి స్వామి పాల్గొన్నారు.

గుమ్మఘట్ట తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రజాక్ వలి తన సిబ్బందితో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యంగం విశిష్టతను ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ విజయలక్ష్మి, ఆర్ఐ రామాంజనేయులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్ ముందున్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి టిడిపి మండల కన్వీనర్ కాలువ సన్నన్న ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచి విజయలక్ష్మి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ హర్షలత అధ్యక్షతన రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ సూర్య నాగిరెడ్డి, అధ్యాపకులు శైలజ రాణి, వెంకటేశులు, షోకత్ అలీ, శేషయ్య, జ్యోత్స్న,



ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న డా॥గేయానంద్

చాముండేశ్వరమ్మ, గోపి డా॥ కె.రవిశంకర్, అనిల్ పాల్గొన్నారు.

డి.హీరేహాల్ మండలం మురడి గ్రామంలో భీమ్ సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహంకు పూలమాలు వేసి రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచి గంగన్న, బసవరాజు, యేసప్ప, శివమూర్తి, సంతోష్, పవన్, హేమంత్, హనుమంత, సోమేశ్, కృష్ణమూర్తి, గంగాధర్ పాల్గొన్నారు.

రాయదుర్గం పట్టణం 16వ సచివాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. సచివాలయ అడ్మిన్ అనురాధ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి 6వ వార్డు సభ్యురాలు బళ్లారి జ్యోతి, 28వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి పి.ధనార్జన, సచివాలయ సిబ్బంది బాలరాజు, రామాంజినమ్మ, వార్డు ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ పాల్గొన్నారు.

బొమ్మనహాల్ ఎంపీడీవో కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో తహశీల్దార్ మునివేలు, ఎంపీడీవో విజయభాస్కర్, ఐకెపి పిఒ గంగన్న పాల్గొన్నారు. మహిళా సంఘాల సభ్యులతో రాజ్యాంగ దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు.

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహశీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో సాల్మన్ భారత రాజ్యాంగ విలువల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సదాశివ, సర్పంచి పార్వతి పాల్గొన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో సాల్మన్, డిప్యూటీ ఎంపీడీవో సదాశివ పాల్గొన్నారు. రాజ్యాంగం ఆవశ్యకతను వారు విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యల్లనూరు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతపురం జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో అనంతపురంలో "భారత రాజ్యాంగాన్ని అర్థం చేసుకుందాం, కాపాడుకుందాం"అనే అంశంపై ఆర్ట్స్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు అధ్యక్షతన కామర్స్, పొలిటికల్ సైన్స్, ఎన్ఎస్ఎస్ విభాగాల సహకారంతో నిర్వహించిన సదస్సులో జెవివి రాష్ట్ర అధ్యక్షుడు డా॥గేయానంద్ పాల్గొని మాట్లాడారు. రాజ్యంగం ద్వారా అందరికీ సమాన హక్కులు లభించాయన్నారు. ఇదంతా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కృషే అన్నారు. కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు, అధ్యాపకులు విజయలక్ష్మి, బాలాజీనాయక్, సుధాకర్, విష్ణుప్రకాష్ సూగప్ప, పి.కేశవులు, జెవివి జిల్లా నాయకులు సాకే భాస్కర్, గాంగేనాయక్, ప్రసాద్, నగర అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి, తిరుపాల్, నాయకులు రామిరెడ్డి, రామకృష్ణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అనంతపురం జెఎన్‌టియు ఓటిపిఆర్‌లో డైరెక్టర్ ఆచార్య జివి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రాజ్యంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒటిపిఆర్ఐ కళాశాల విద్యార్థులచే ఉపాధ్యాయులు, బోధనా, బోధనేతర సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.గోపీనాథ్, డిప్యూటీ రిజిస్ట్రార్ బి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అనంతపురం నగరంలోని ఎస్‌వి డిగ్రీ, పిజి కళాశాలలో వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ఎన్ఎవి.ప్రసాద్, ఏవో శ్రీనాథ్, జి.ఆనంద్ బాబు, టి.సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి రాజ్యాంగం ఆవశ్యకతపై తెలియజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ విష్ణుమూర్తి, ఎఒ గిరిజా మనోహర్ రావు పాల్గొన్నారు.

ఆత్మకూరు మండల కేంద్రంతోని పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురించి నాటికలు ప్రదర్శించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించి నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో జి.లక్ష్మీనరసింహ, డిప్యూటీ ఎంపిడిఒ సాదిక్ వలి, ఎంఈవో రామాంజనేయులు, కేజీబీవీ ఎస్ఒ లీమారోస్, జడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీదేవి పాల్గొన్నారు.

బెళుగుప్పలోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నాని రాజ్యాంగం విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయులు సంధ్య, భారతి, శైలజ, రషీద, ఎర్రిస్వామి, మమత, నాగవేణి, శిరీష, మాలశ్రీ, నవీన, అంజలి పాల్గొన్నారు.

కూడేరు మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి సర్పంచి లక్ష్మిదేవి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మన్న, రాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యంగం తయారు చేయడంలో అంబేద్కర్ కృషిని వారు కొనియాడారు. తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రీ సర్వే డిటి ప్రసాద్, సిఎస్‌డిటి శాంతి కుమారి పాల్గొన్నారు.

రాప్తాడు ఎంపిడిఒ కార్యాలయం ఎదురుగా ఉన్న డా॥బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళు అర్పించారు. అంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డు తెగల ఉద్యోగుల సంఘం, భీమ్ రావ్ యువజన సంఘం నాయకులు కటిక జయరాం, ఓబులేసు, నాగేంద్ర, ముత్యాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో రాజ్యంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కటిక జయరాం, బాలనాగేంద్ర, రమేష్, కృష్ణ, నాగ, నాగప్ప, రమేష్, బాబు, మూర్తి పాల్గొన్నారు.

రాయదుర్గం కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బందం, విద్యార్థులు కళాశాల మైదానంలో రాజ్యాంగ పీఠికను పఠించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు లక్ష్మీనారాయణ, సునీల్, నరసింహులు, పరీసా ఫిర్దోస్, పాలరాజు లక్ష్మీనారాయణ, ప్రసాద్, నాగరాజు, వినోద్ కుమార్, మల్లికార్జున, ప్రశాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ నారాయణ, కోదండ రాములు, నాగప్ప, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు క్యాడెట్లు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం ఎంపిడిఒ కార్యాలయంలో రాజ్యంగ దినోత్సవం కార్యక్రమాలను ఎంపిడిఒ ఉమాదేవి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవో రవి, ఎన్ఆర్ఈజీఎస్ జెఇ ప్రకాష్, ఏపీవో రవిచంద్ర, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఎదురుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవంను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య, వేములపాడు సింగిల్ విండో ప్రెసిడెంట్ నాగముని రెడ్డి, తాడిపత్రి మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పరిమి శ్రీహరి, ఆదినారాయణ, విశ్వనాథ్ పాల్గొన్నారు.


ఆత్మకూరులో విద్యార్థులకు మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



బుక్కరాయసముద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి

పామిడి పట్టణంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి తహశీల్దార్ షర్మిల, ఎస్ఐ రవిప్రసాద్, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఎం నేతలు అనిమిరెడ్డి, మల్లేష్, బీఎస్పీ నాయకులు వెంకటయ్య, ఎదురూరు ఓబులేసు, ఎదురూరు మల్లికార్జున తదితరులు అంబేద్కర్‌కు నివాళులు అర్పించి రాజ్యంగం ఆవశ్యకతను తెలియజేశారు.

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రజావేదిక వద్ద బుధవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు ఛైర్మన్ లక్ష్మిదేవి, వైస్ ఛైర్మన్ కోనంకి రాజశేఖర్, సింగిల్‌విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, నాయకులు కొల్లాపురప్ప, అనిల్‌చౌదరి, డిష్‌మురళి, సునీల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ర్పించారు. అలాగే ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి మారుతమ్మ, ఎంపిడిఒ ధనుంజయ, ఏఓ శంకర్, కార్యాలయ సిబ్బంది రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. అన్ని గ్రామ పంచాయతీలు, వివిధ శాఖల్లో ఆయా అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆసోసియేషన్ నాయకులు తిప్పేస్వామి, కృష్ణయ్యచౌదరి, పాండురంగ, అంజనప్ప ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.

గుత్తి ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి జి.విశాలాక్షి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహిం చారు. స్థానిక గుంతకల్లు రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు చికెన్ శీనాయాదవ్‌తో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పత్తికొండ రోడ్డు కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. లచ్చానుపల్లి రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎపి ఎమ్మార్పీఎస్, సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.


డిఎంహెచ్ఒ కార్యాలయంలో రాజ్యాంగంపై ప్రతిజ్ఞ


గుమ్మఘట్ట తహశీల్దార్ కార్యాలయంలో..


జెఎన్‌టియు ఓటిపిఆర్ఐలో..


రాయదుర్గం సచివాలయంలో..